# దివ్యానుభూతి

శ్రీరంగం శ్రీనివాసరావు గారు, బి. ఏ.,

(కవితాసమితి)

సంకులప్రరోధరచ్ఛటాపంకిలనిబి
    డాంధకారనిర్జనవీథికాంతరముల
నా చరించెడువేళ ప్రోన్మత్తరీతి,
అవశ మొనరించు దివ్యతేజోనుభూతి
సరసినై చల్లనై నన్ను జలకమార్చె,
నందనవనీలతాంతకాంతస్రజమ్ము
గా నొకక్షణమ్ము నామెడ కౌగిలించె
కాలభటులు తొందరగా వినీలదీర్ఘ
సూత్రహస్తులు నను డాసి సుమదళీప
రిమళావృతమద్గ్వసీమ కాంచి
తలకి తలయూచి ఇరులకై తరలినారు
ఇపుడు మేఘముల్ విచ్చిపోయినవి నాకు
గగనమందె కలదు తారకాస్రజమ్ము,
ఇంక నే నిత్యరాకాశశాంకమూర్తి
నై నభోరాజ్యపాలిక లావరింతు!

---